నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023
ADILABAD
పేజీలు : 12
PAGES

# విజయీభవ

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు

● ఆలయాలు ముస్తాబు ● రామ్‌లీలాకు సర్వం సిద్ధం

**చెడుపై మంచి** సాధించిన విజయానికి ప్రతీకగా చెప్పకునే విజయదశమి రానే వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సోమవారం ఈ వేడుక జరుపుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. ఇక విద్యుద్దీపాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా, కొత్త శోభ సంతరించుకున్నది. పలుచోట్ల రామ్‌లీల నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

- చెన్నూర్ టౌన్, అక్టోబర్ 22

IV

నేడు విజయదశమి



● అర్ధ శతాబ్దపు ఆకాంక్షలు నెరవేరే వేళ!

# గిరిజనేతరులకు 'పోడు' పట్టాలు

**ఇప్పటికే అర్హులైన ఆదివాసులకు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం**

● ఈసారి అధికారంలోకి రాగానే గిరిజనేతరులకు పంపిణీ

● బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొనడంపై హర్షాతిరేకాలు

-2లో..



**అడవి తల్లి ఒడిలో గిరిజనులు,** గిరిజనేతరులు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి జీవనం సాగిస్తున్నారు. జీవనోపాధి కోసం దశాబ్దాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్నారు. అడవులను నరికి సాగు చేసుకుంటుంటే పోలీసులు, రెవెన్యూ శాఖల వారితో నిత్యం ఘర్షణలు జరుగుతూ ఉండేవి. విసుగు చెంది పోడు భూములపై హక్కుల కోసం ఆందోళనలు చేసినా.. ఏండ్లపాటు పాలించిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు పట్టించుకున్న పాపాన పోలేదు. కేసులు నమోదు చేసి అవస్థలపాలు చేసిన సందర్భాలు కోకొల్లలు. దీనిని గమనించిన బీఆర్ఎస్ సర్కారు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పోడు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు అందించింది. దీనికితోడు రైతుబంధు, రైతుబీమా కల్పించి ఆదుకుంటున్నది. తాజాగా.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో గిరిజనేతరులకు కూడా పోడుపై హక్కులు కల్పిస్తామని పేర్కొన్నారు. అర్ధ శతాబ్దపు ఆకాంక్షలు నెరవేరనుండగా, గిరిజనేతరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- మంచిర్యాల, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



దిలావర్‌పూర్ : అమ్మవారి నగల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

.. వివరాలు 2లో

# వైభవంగా గంగనీళ్ల జాతర

● గోదావరిలో అమ్మవారి ఆభరణాలకు అభిషేకం

● ఊరూరా మంగళ హారతులతో మహిళల స్వాగతం

# వాడవాడలా పూల వసంతం

● వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

● ప్రధాన కూడళ్లలో ఆడిపాడిన మహిళలు

● కోలాటాలతో అలరించిన యువతులు

● వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ సంతోషం

● పోయిరా గౌరమ్మా.. అంటూ వీడ్కోలు

● పాల్గొన్న ప్రజాప్రతినిధులు

మధ్య పేజీలో



మంచిర్యాల పట్టణంలోని రెడ్డీ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



# ప్రజాక్షేత్రంలో ఆటోడ్రైవర్లే కీలకం

● కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలి..

● కారు గుర్తుకే ఓటు వేసి పట్టం కట్టాలని పిలుపు

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

● భారీ ఎత్తున ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్‌లో చేరిక

● కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

..2లో